<u>విషయము నెం. 128 :</u>

<u>రి.క.నెం.3864/86-ఎఫ్2,</u>

విషయము :- గృహ నిర్మాణ పథకములు - హడ్కో గృహ నిర్మాణ పథకములు - వేపగుంట మరియు పెదగంట్యాడ ఫేజ్-2 - గృహ నిర్మాణ మరియు స్థల అభివృద్ధి పథకములు హడ్కో ఋణ సహాయము డాక్యుమెంటేషను గురించి.

---

ఈ క్రింద పేర్కొనిన వేపగుంట, పెదగంట్యాడ మరియు అంబేద్కర్ నగర్ (ఇ.డబ్ల్యు.యస్.) గృహ నిర్మాణ మరియు స్థల అభివృద్ధి పథకములు నగరాభివృద్ధి సంస్థ హడ్కో వారి ఋణ సహాయముతో చేపట్టెను. హడ్కో, న్యూ ఢిల్లీ వారు ఋణ సహాయమును ఒక్కొక్క స్కీమునకు క్రింద ఉదహరించిన విధముగా మంజూరు చేసిరి.

| స్కీము పేరు | | హడ్కో మంజూరు చేసిన ఋణ సహాయము (రూ.లు లక్షలలో) |
|---|---|---|
| 1. వేపగుంట ఎమ్.ఐ.జి. గృహ నిర్మాణ పథకము | : | 139-42 |
| 2. వేపగుంట ఎమ్.ఐ.జి. స్థల అభివృద్ధి పథకము | : | 32-86 |
| 3. పెదగంట్యాడ హెచ్.ఐ.జి. గృహనిర్మాణ పథకము | : | 86-26 |
| 4. పెదగంట్యాడ ఎమ్.ఐ.జి.-1 గృహనిర్మాణ పథకం | : | 52-50 |
| 5. పెదగంట్యాడ ఎల్.ఐ.జి.-2 గృహనిర్మాణ పథకం | : | 121-20 |
| 6. పెదగంట్యాడ స్థల అభివృద్ధి పథకము | : | 12-41 |
| 7. అంబేద్కర్ నగర్ (ఇ.డబ్ల్యు.యస్.) గృహ నిర్మాణ పథకం, మధురవాడ వద్ద. | : | 16-84 |

సదరు మంజూరు చేసియున్న ఋణ సహాయమునకు అగ్రిమెంటు చేయుటకు గాను హడ్కో వారు ఈ క్రింద ఉదహరించిన డాక్యుమెంటులు కావలెనని అడిగి యున్నారు.

1. లోను అగ్రిమెంటు, మరియు తనఖా చేయుటకు అవసరమగు పవర్-ఆఫ్-అటార్నీ లేక దానికి అనుబంధమగు అవసరమైన వుడా డాక్యుమెంటులు.
2. హడ్కో వారితో డాక్యుమెంటు చేయునపుడు సీలు వేయుటకు ఈ సంస్థచే ధృవీకరించిన తీర్మానము.

/ఇంకావున్నది/

64

- 2 -

అయిటము నెం.1ని గూర్చి అసోసియేట్ ప్లానరు-1, వుడా గారిని లోను అగ్రిమెంటు చేయుటకు, మరియు తనఖా చేయుటకు వుడా తరఫున అధీకృతము చేయుటకు అనుమతి చేయవలసినదిగా కోరడమైనది.

అయిటము నెం.2ని గూర్చి అగ్రిమెంటుచేయునపుడు అగ్రిమెంటు పై సీలు వేయుటకు అనుమతించవలసినదిగా అథారిటీ యొక్క అనుమతి కోరడమైనది.

పై విషయమును నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకు సమర్పించడమైనది.

128